2 లో..



## 44 ఏళ్ల తర్వాత నేస్తాల కలయిక

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
Yadadri Temple
సోమవారం 2 మార్చి 2026 పేజీలు : 14

## బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో

# గ్రామాలన్నీ శస్యశ్యామలం

**రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాములబండలోని సీతారామచంద్ర స్వామి రథోత్సవంలో పాల్గొన్న మంత్రి**

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో నల్గొండ నియోజకవర్గంలోని గ్రామాలన్నీ షష్యశ్యామలం చేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ మండలం రాములబండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు



2 లో..

2 లో..



## చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

చత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ మండలం రాములబండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి వీర శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.



10 లో

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు భూమి పూజ కార్యక్రమం

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కులమత బేధాలు లేకుండా అందరూ ఒకే చోటు నల్లగొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాలు శాసించే జిల్లా నల్లగొండ**

## బుద్ధవనం చేరుకున్న దమ్మ పాదయాత్ర

10 లో..



# 44 ఏళ్ల తర్వాత నేస్తాల కలయిక

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కోదాడ టౌన్, మార్చి 01 (ప్రజా జ్యోతి):

హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు నాలుగు దశాబ్దాల క్రితం విడిపోయిన పూర్వ విద్యార్థులు మళ్ళీ కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయ ఆలింగనాలతో మురిసిపోయారు. 1981- 82 కోదాడ జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కోదాడ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ ల అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో పాత రోజులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు సందడిగా గడిపారు. చదువుకున్న నాటి అల్లరి, స్నేహం ఇప్పటికీ తమ మనసుల్లో పదిలంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.నేటి యాంత్రిక జీవనంలో పాత స్నేహితులను కలుసుకోవడం మనసుకి ఎంతో ఉల్లాసాన్ని ఇస్తుందన్నారు. స్నేహితుల మధ్య ఉన్న ఈ అనుబంధం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# ఇంటి వద్దకే పోలీసు సేవలు ఎఫ్ఐఆర్ నమోదు

అడ్డగూడూరు మార్చి 1 (ప్రజా జ్యోతి)

అడ్డగూడూరు మండలం ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ పోలీసు శాఖ ప్రజలకు మరింత వేగంగా మరియు పారదర్శకంగా సేవలు అందించడానికి ప్రవేశపెట్టిన కీలకమైన సంస్కరణ అయిన "ఆన్-సైట్ ఖీ×=" ాఅ-ంఱవ ఖీ×= ని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈరోజు అడ్డగూడూరు పోలీస్ వారు తమకు వచ్చిన 100 కాల్ లో బొడ్డుగూడెం గ్రామానికి చెందిన పిర్యాది కురిమిల్ల ఉమా ఔ/ా రాజ్ కుమార్ తనను తన అత్త పద్మ, మామ సోమయ్యలు శారీరకంగా వేధిస్తున్నారని అలాగే ఈ రోజు మధ్యాహ్నం తన ఇంట్లోకి వచి చేయి చేసుకున్నారని చెప్పగా వెంటనే స్థానిక ఎస్సై వెంకట రెడ్డి బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్, రాజశేఖరరెడ్డి లు పిర్యాది ఇంటి వద్దకు వచ్చి జరిగిన విషయం తెలుసుకొని పిర్యాది నుండి పిర్యాదు తీసుకోని అక్కడికక్కడే ాఅ ంఱవ ఖీ. ×. = చేసి పిర్యాదు రాలికి అందచేసి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించినారు

మండలం లోని మహిళలు చిన్నపిల్లలు వంటి వారి పై ఏదైనా నేరాలు జరిగినట్లయితే వెంటనే 100 కి డయల్ చేసినట్లయితే పోలీసు వారు సత్వరం స్పందించి అక్కడికక్కడే ఖీ×= చేస్తారని తెలిపినారు



# బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో గ్రామాలన్నీ శస్యశ్యామలం

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రాములబండలోని సీతారామచంద్ర స్వామి రథోత్సవంలో పాల్గొన్న మంత్రి

నల్గొండ రూరల్ మార్చి 1 (ప్రజా జ్యోతి)





బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో నల్గొండ నియోజకవర్గంలోని గ్రామాలన్నీ షష్యశ్యామలం చేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ మండలం రాములబండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన రథోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి రథోత్సవంలో రథాన్ని లాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇలాంటి పండగలు గ్రామస్తుల మధ్య ఐక్యత, అనుబంధాలను మరింత పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ సీతారాములను ప్రార్థించినట్లు పేర్కొన్నారు. రాములబండ గ్రామానికి వస్తే ఆ సీతారాములవారే గుర్తుకు వస్తారని అన్నారు. గ్రామంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు, రథోత్సవాల కార్యక్రమాలలో పాల్గొంటుంటే నిజంగా ఆ సీతారామ చంద్రుల వారిని చూసినట్టుగా అనుభూతి కలుగుతుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా మూడు నెలల్లో అన్ని చెరువులను నింపి ఈ ప్రాంతాన్ని శస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. దోమలపల్లి, రాములబండ,కాకుల కొండారం, దీప కుంట చెరువులను నింపడంతో పాటు కాలువల లైనింగ్ లు కూడా పూర్తి చేస్తానని అన్నారు. అదేవిధంగా దోమలపల్లి చెరువు రూ.10 కోట్లతో లిఫ్టు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నల్గొండ నుంచి మునుగోడుకు రూ.150 కోట్లతో డబల్ రోడ్డుకు పది రోజుల్లో టెండర్లు పిలుస్తామని చెప్పారు. రాములబండ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి సంబంధించి భూముల పరిరక్షించడం జరుగుతుందని అన్నారు. దేవాలయానికి సంబంధించిన భూముల కౌలును దేవాలయ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్, బొబ్బలి ప్రకాశ్ రెడ్డి, దేవాలయ ధర్మకర్తలు, గ్రామపంచాయతీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక చత్రపతి శివాజీ మహారాజ్

యువత కలసికట్టుగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలి

చత్రపతి శివాజీ కమిటీని అభినందించిన

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ రూరల్ మార్చి 1(ప్రజా జ్యోతి)

చత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ మండలం రాములబండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి వీర శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత కలసికట్టుగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహ ఏర్పాటు స్థలదాత పల్లె సుగుణమ్మ, విగ్రహ దాత వంగాల కిరణ్ కుమార్ గౌడ్, చత్రపతి శివాజీ కమిటీని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరు లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ , సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్, బొబ్బలి ప్రకాష్ రెడ్డి,చత్రపతి శివాజీ కమిటీ చైర్మన్ గూడూరి ఉమారెడ్డి, వైస్ చైర్మన్ బొంత వెంకన్న,కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, కోశాధికారి బొబ్బలి నరసింహారెడ్డి, వరికుప్పల రాజు, కృష్ణంరాజు,మహేష్, బొబ్బలి వెంకట్ రెడ్డి,పల్లె కృష్ణారెడ్డి, బొబ్బలి గణేష్ రెడ్డి, ఎన్నమల్ల సురేష్, గౌతమ్,శ్రవణ్, చామకూరి రామయ్య,మాజీ ఎంపిటిసిచిలక రాజు బిక్షం,బొబ్బలి గణేష్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులుపాల్గొన్నారు.



# రైతు భరోసా అమలు విషయంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం..

**కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**భువనగిరి,మార్చ్ 1 (ప్రజాజ్యోతి)**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు,కావస్తున్నా రైతుబంధు,అమలు విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలంగాణ,రాష్ట్ర బీజేపీ పార్టీ రైతు,మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ ప్రభుత్వం పై మండి పడ్డారు. ఈ సందర్భంగా వారు,మాట్లాడుతు యాసంగి విషయంలో,రబీ,సీజన్లో నాటు పెట్టే,కంటే ముందే రైతుబంధు వేయాలని మొన్నటికి మొన్న మిర్యాలగూడ మీటింగ్లో ఒక సమావేశం లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలు అయిన తర్వాత,అందరికీ రైతుబంధు వేస్తానని చెప్పిఅమలు చేయక పోవడం,విడ్డూరంగా ఉందని అన్నారు. రైతన్నలకు,నాట్లు వేసుకుంటే కొంత,ఆసరా ఉంటుందని కాని ప్రభుత్వం రైతుబంధు విషయంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు ఇకనైనా వెంటనే రైతు బంధు నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు లేని యెడల అసెంబ్లీ ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

**– ఐద్వా మండల కార్యదర్శి**

**కొండమడుగు నాగమణి డిమాండ్**

**భువనగిరి,రూరల్ మార్చ్ 1 (ప్రజాజ్యోతి)**

అధికారంలోకి వస్తే మహిళలకు,సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్క రించి,వారి సంక్షేమానికి పెద్ద ఎత్తున పాటు పడతామని చెప్పి,హామీలు ఇచ్చి గెలిచిన రెండు సంవత్సరాల్లో ఇచ్చిన హామీలకు అమలు చేయ డంలో,కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి విమర్శించారు. ఆదివారం ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా ఒక్కరోజు సభ్యత్వ కార్యక్రమాన్ని భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికి ఐద్వా నాయకత్వంతో కలిసి సభ్యత్వం చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ కానుక పేరుతో కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని, మహాలక్ష్మి కింద నెలనెలకు మహిళలకు రూ. 2500 ఇస్తామని, విద్యార్థినీలకు స్కూటీలు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పింఛన్ పెంపు వంటి హామీలేవి అమలు చేయకుండా మొండి చెయ్యి చూపిస్తున్నదని అన్నారు. డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని నేటికీ ఇవ్వడం లేదని, గ్యాస్ సబ్సిడీ కూడా అందడం లేదని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా అమలు చేయలేదని కేవలం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మినహా ఏది అమలు చేయడం లేదని ఆరోపించారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.



# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

**అమరవీరుల త్యాగఫలమే వర్గీకరణ**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత చింతాబాబు మాదిగ**

**కోదాడ టౌన్ ,మార్చి 01 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని గాంధీనగర్ హరిజనవాడలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ స్తూపం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధ్యమైందన్నారు. సాధించుకున్న వర్గీకరణను అమరవీరులకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకుని మాదిగ బిడ్డలు చదువు, ఉద్యోగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో మాదిగలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ప్రభుత్వం వెంటనే ఎవరైతే దాడులు పాల్పడుతున్నారో వాళ్లని శిక్షించాలన్నారు. ఎమ్మార్పీఎస్



యువసేన జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి స్వామి, హరిజనవాడ పెద్దలు కుడుములు కోటేష్, మోతే మండల అధ్యక్షులు ఉప్పల వినోద్,యలమర్తి ఉపేందర్, బచ్చల కూరి విజయ్, కుడుముల గోపి,సోమపంగు విక్కీ,చింత వినయ్, కుడుముల నవీన్,కందుల జగదీష్,మిట్టగనపుల గోపి, కుడుముల వినయ్,జమ్ముల మసిన్ధరావు,చింతా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్యం సరే

**సాధారణ పౌరుల వైద్యంసంగతి ఏమిటి?**

**: తెలంగాణ జన ఫ్రంట్**

**తెలంగాణ పౌరులకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని**

**తెలంగాణ జన ఫ్రంట్ డిమాండ్ చేస్తుంది.**

**భువనగిరి జిల్లాలో పర్యటించిన తెలంగాణ జన ఫ్రంట్ నాయకులు**




రాజాపేట,మార్చి 1(ప్రజా జ్యోతి ) వివిధ ప్రజా సంఘాలు మరియు తెలంగాణ ఉద్యమ కారుల తో ఏర్పాటైనా తెలంగాణ జన ఫ్రంట్ స్టిరింగ్ కమిటీ సభ్యులు భువనగిరి జిల్లాలో పర్యటించారు. రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో స్టిరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడరు. జన ఫ్రంట్ చెర్మెన్ వలిగొండ విజయరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వ ఉద్యోగులు తమ సౌకర్యం మాత్రమే పని చేస్తున్నారని అందుకు నిదర్శనమే ప్రభుత్వ ఉద్యోగులకు 1998 రోగాలకు ఉచిత వైద్యం అందించడం అని ఆరోపించారు, ఉద్యోగులకు వైద్యం అందిచడం సరైందే కాని మరి ప్రజల వైద్యం సంఘతి ఏమిటి అని ప్రశ్నించారు. భూటాన్ లాంటి దేశాలు అక్కడి పౌరులకు ఉచిత విద్య, వైద్యం అందిస్తున్నాయని తెలిపారు, లక్షల జీతాలు ఉన్న ఉద్యోగులకు సదుపాయాలు కల్పించి పేద ప్రజల ను విస్మరించడం ప్రజాస్వామ్యం కాదని అన్నారు. స్టిరింగ్ కమిటీ సభ్యుడు పీపుల్స్ యూనియన్ ఫర్ లిబర్టీ అండ్ జస్టిస్ ( పి యు ఎల్ జె) ఉపాధ్యక్షుడు చెందులాపురం భూపతి మాట్లాడుతూ రాష్ట్రం లో కుల,మత ద్వేషం తో దాడులు జరుగుతున్నవి వాటిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు, నాగర్ కర్నూల్ లో చిన్నారి మృతికి కారణం అయినా నిందితులను అందరిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చెశారు. బహుజన సైన్యం అధ్యక్షుడు పోలె విష్ణు మాట్లాడుతూ అందరికి సమాన విద్య దొరకడం లేదని, పేద వాళ్ళ పిల్లలు ధనవంతుల పిల్లలు ఒకే పాఠశాలలో చదివే విధానం అమలు చేయాలనీ డిమాండ్ చెశారు. స్టిరింగ్ కమిటీ సభ్యులు బండ్ల బుజ్జి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య హక్కు చట్టం సరిగా అమలు కావాడం లేదని అన్నారు, స్టిరింగ్ కమిటీ సభ్యుడు పెంట రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రదానంగా ప్రభుత్వ కార్యాలయం లలో. మరియు అంగన్వాడీ టీచర్స్. ఆశవర్క్ లు, గ్రామపంచాయతీ లలోని కారోబారులు. గ్రామపంచాయతీ కార్మికులు. వెలుగు ఆఫీస్ లో నీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తూ లను రెగ్యులర్ చేయాలనీ డిమాండ్ చేస్తున్నాను. భువనగిరి జిల్లాలో విద్య వంతులు, ప్రజా సంఘాలు తెలంగాణ జన ఫ్రంట్ లో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సాలిడారిటీ మూవ్ మెంట్ ( డి ఎస్ యం) రాష్ట్ర కమిటీ సభ్యుడు జంగా శ్రీకాంత్, మరియు పెంట సత్యనారాయణ, మారోజు కుమారస్వామీ, బల్దా చెంద్రయ్య, కొత్తకొండ వెంకటేష్ యోబు , మీసాల నర్సింగ రావు, సమ్మయ్య, రంగళ్ల మల్లేశం, రాపాక కృష్ణ, రాపాక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య

**గుండాల మండలంలో దారుణ ఘటన--గ్రామంలో విషాద వాతావరణం**

**గుండాల, మార్చి 01 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలో భార్యాభర్తల మధ్య జరిగిన ఘర్షణ విషాదాంతానికి దారితీసింది. తరచూ జరుగుతున్న వాగ్వాదాలు చివరకు హత్యకు కారణమయ్యాయి. కోపోద్రిక్తతతో భార్య తన భర్తను సుత్తితో కొట్టి హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,గుండాల గ్రామానికి చెందిన మాదరబోయిన బిక్షం (60) మరియు అతని భార్య ఉప్పలమ్మ (57) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని స్థానికులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 2.30 గంటల సమయంలో జరిగిన వాగ్వాదం ఉద్రిక్తతకు దారితీసి, నిద్రిస్తున్న భర్త తలపై భార్య సుత్తితో దాడి చేసినట్లు సమాచారం. తీవ్ర గాయాల పాలైన బిక్షం అక్కడికక్కడే కుప్పకూలగా, కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి యాదాద్రి డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ గౌడ్, ఎస్సై తేజం రెడ్డి చేరుకుని ఘటనపై విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో గుండాల గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది.



# ఘనంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చన

## భక్తిశ్రద్ధలతో సాగిన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర తొలి రోజు కార్యక్రమాలు

**వేములపల్లి మార్చి 1(ప్రజా జ్యోతి) :-**

వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో ఉన్న ప్రాచీన క్షేత్రం శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం జాతర తొలి రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతరలో భాగంగా మొదటి రోజు ఉదయం 10 గంటలకు శాస్త్రోక్తంగా గణపతి ప్రార్థనతో పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం పంచామృత రుద్రాభిషేకం, అమ్మవారికి లక్ష కుంకుమార్చన, అష్టోత్తర శతనామ పూజలు, మంగళ నీరాజన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు సాగుతుండగా ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో మార్మోగింది. ఈ పూజా కార్యక్రమాలను వేద పండితులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతర తొలి రోజున నలుమూలల గ్రామాల నుంచి వచ్చిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. సుమారు 300 మందికి పైగా భక్తులు ఈ పవిత్ర పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. లక్ష కుంకుమార్చన పూజలో పాల్గొనడం వల్ల సౌభాగ్యం, శాంతి, సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసంతో మహిళలు ప్రత్యేక భక్తితో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్



బ్రహ్మదేవ విద్యాసాగర్, గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ ఆధ్వర్యంలో అన్నదాతల సహకారంతో ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదానంలో పాల్గొన్న భక్తులు ప్రసాద స్వీకరణతో ఆనందం వ్యక్తం చేశారు. ఐదు రోజుల పాటు కొనసాగనున్న ఈ జాతరలో భాగంగా ప్రతిరోజూ వివిధ పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. భక్తి, ఐక్యత, సంప్రదాయాల ప్రతీకగా నిలిచే ఈ జాతర ఆమనగల్లు గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్ ఉప సర్పంచ్ శాలెం రాజు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 34ఏళ్ల తర్వాత నేస్తాల కలయిక

### పూర్వ విద్యార్థుల కలయిక



**కోదాడ టౌన్,మార్చి 01 (ప్రజా జ్యోతి):**

కోదాడమున్సిపల్ పరిధిలోని స్థానిక కొండపల్లి రాఘవమ్మ రంగారావు కళాశాలలో 1992 డిగ్రీ బ్యాచ్ విద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత స్నేహితుల క్లాస్ మెంట్ ఏ వి మధుసూదన్ రావు శ్రీదేవి స్థానిక ఉత్తమ పద్మావతి నగర్ నివాస గృహంలో కలిశారు ఈ సందర్భంగా జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయ ఆలింగనాలతో మురిసిపోయారు. ఒకరిని నొకరు కుటుంబ నేపథ్యం పిల్లల చదువులు విషయాలను తెలుపుకున్నారు అనంతరం మధుసూదన్ రావు శ్రీదేవి దంపతులను పూలమాల సాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కలయికను ఏర్పాటు చేసిన శ్రీదేవి మధుసూదన్ రావు దంపతులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓరుగంటి శ్రీనివాసరెడ్డి ,దామోదరాచార్యులు మట్టపల్లి రావు ,మౌలాలి, నరసయ్య ,కే వెంకటేశ్వర్లు మాధవరావు డి శ్రీనివాస్ రెడ్డి నరసింహ ,శేఖర్ , బుద్ధాశేఖర్, ప్రసాదు, సత్యనారాయణ, బుచ్చయ్య , జూలకంటి రామిరెడ్డి ,నరసింహ నాయక్ ,నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఆంజనేయులు, బంక వెంకటరత్నం పద్మావతి, శ్రీదేవి , అరుణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయ సృష్టి-2026 సైన్స్ ఫెయిర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో ఆదివారం జయ సృష్టి-2026 పేరిట సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా సంస్కృతి,సంప్రదాయాలు తెలిపే బొమ్మల కొలువు,భయకంపితులను చేసే డెవిల్ హౌస్,హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్వీసీ-33,37



నమూనాలు,నానో ట్యూబ్ నమూనా,సోలార్ ఎనర్జీ,యుద్ధ ట్యాంక్, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్ బై రిమోట్, ఫుడ్ కోర్ట్, స్పేస్ రూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మెడికల్ క్యాంపులో



తల్లిదండ్రులు తమ పిల్లలచే పరీక్షలు చేయించుకుని తమ పిల్లలను డాక్టర్లుగా చూసి ఆనందించారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు.భౌతిక, రసాయన,సాంఘిక, జీవశాస్త్రాల విషయాల అనువర్తనాలను సులువుగా అర్థమయ్యేలా తమ ప్రయోగాలతో విద్యార్థులు వివరించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటికి పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జయ సృష్టి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం...

**హాలియా,మార్చి1(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ చింతల చంద్రారెడ్డి కౌన్సిలర్లను పాలకవర్గాన్ని హాలియా విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఆదివారం కాతోజు ఎల్లయ్య చారి అధ్యక్షతన మున్సిపల్ నూతన పాలకవర్గం సభ్యులు చైర్మన్ చింతల చంద్రారెడ్డి తో పాటు కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,కడమంచి ప్రమీల శ్రీను,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,బొంగరాల యేసు రాజు,మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్,చేరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు,ఎడవల్లి మేరీ రంజిత్ లను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కంచోజు కృష్ణమాచారి,పాలోజు శేఖరా చారి,నాగార్జున పరిపూర్ణాచారి నాగార్జున బ్రహ్మాచారి,బొడ్డుపల్లి ద్రోణాచారి,శ్రీనివాస చారి, యుగేంద్ర చారి,సత్యనారాయణ చారి,లక్ష్మణ చారి,శంకరాచారి, సైదాచారి,శ్రీనివాస్ చారి, ఆంజనేయ చారి,వెంకటాచారి రాజయ్య,నాగాచారి,గణేష్ చారి రమేష్ చారి,శివ చారి,అశోక్ చారి జయరాం,యాదగిరి,లక్ష్మీపతి చారి హనుమంతరావు,శ్రీమన్నారాయణ,దుర్గా చారి రామ్మూర్తి,శ్రీధర్,పురోహితులు గొట్టిముక్కల నరసింహచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# అక్షర సామాజిక సేవలు అభినందనీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01(ప్రజాజ్యోతి):అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో ఎస్ కెఆర్ కన్‌స్ట్రక్షన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో, శంకర కంటి హాస్పిటల్ హైదరాబాద్ సారథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, వైస్ చైర్మన్ ఎండి.షఫీ ఉల్లా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.సర్వేంద్రియాణం నయనం ప్రధానం అన్నారు. ప్రతి మనిషికి ఆరోగ్యమే మహాభాగ్యమని, ఎన్ని సంపదలు ఉన్న ఆరోగ్యం లేకపోతే అది వ్యర్థమని తెలిపారు.ప్రతి ఒక్కరు కంటి వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న అక్షర ఫౌండేషన్ ని అభినందించారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అక్షర ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, బత్తుల దామోదర్ రెడ్డి మందడి రమాదేవి, వీర్లపాటి వెంకన్న, సొల్లేటి ఉపేంద్రాచారి, షేక్ నజీర్ బాషా, సుభాష్ చంద్రబోస్, బ్రాహ్మణ కల్యాణ మండపం ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్ర రావు, శంకర్ కమిటీ ఆర్గనైజర్ విజయకుమార్, బత్తుల ఉపేందర్, గౌరిశెట్టి అప్పారావు, నర్సింగ్ ఫ్యాకల్టీ దుర్గ భవాని, కాసర్ల సైదులు, యాస అక్షయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ లు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం అభినందనీయం

## వెన్నెల ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01(ప్రజాజ్యోతి):జర్నలిస్ట్ లు వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని వెన్నెల ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి, వైదురాలు దివ్య, ఆసుపత్రి నిర్వాహకులు బయ్య దయాకర్ లు అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించి ఈసీజీ, బీపీ, షుగర్, ఊపిరితిత్తులకు సంబంధించిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని బాలుర హైస్కూల్లో ఆదివారం వారు ప్రారంభించి మాట్లాడారు.సమాజంలో ప్రభుత్వాలు మార్చే శక్తి జర్నలిస్టులకు ఉందని,నిరంతరం వార్తా న్యూస్ కవరేజ్ కొరకు వెళుతుంటారని కాబట్టి ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలను స్క్రీనింగ్ చేస్తే ఆరోగ్య సమస్యలను గుర్తించి నయం చేసే ఛాన్స్ ఉంటుందని తెలిపారు.ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి సహకరించిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు.టి యు డబ్ల్యూ జె,ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం శుభపరిణామమని అన్నారు.టి యు డబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ఎలాంటి వేతనాలు లేకున్న జీవితాలను పణంగా పెట్టి ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల కు వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఆసుపత్రి నిర్వాహకులకు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మంచి ఫిట్నెస్ కలిగి ఉండాలని కోరారు.టీఎస్ జెఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా 24 గంటలు ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు వైద్య శిబిరం ఏర్పాటు మంచి ఆలోచన అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే 143 జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య యాదవ్, సీనియర్ జర్నలిస్టు, జహంగీర్ సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాసరెడ్డి, బచ్చు పురుషోత్తం,వెంకట్ రెడ్డి,ఉయ్యాల నరసయ్య గౌడ్,గుంటి



శ్రీను,పెనుగొండ మల్లికార్జున్,కొండ్లె కృష్ణయ్య,తండు వెంకన్న గౌడ్,దోసపాటి అజయ్ గౌడ్,వాసా చంద్రశేఖర్, జహీర్, శ్రీనివాస్, సుమన్, రమేష్, సూర్య,వెన్నె ల ఆస్పత్రి సిబ్బంది నాగరాజు, మధు,చైతన్య, రియాజ్,రేష్మ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలను అందించినందుకు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులు ఎవరికైనా వెన్నెల ఆసుపత్రిలో ఓపి ఫీజు లేకుండా ఉచితంగా చూస్తామని డాక్టర్ నరేష్ నిర్వాకులు దయాకర్ హామీ ఇచ్చారు.

# మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణా మర్చంట్స్ అండ్ ఫ్యాన్సీ అసోసియేషన్ భవన్ లో ఆదివారం జరిగిన సమావేశంలో సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మొత్తం 79 మంది సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గౌస్ భాయి, సెక్రటరీగా సూరి, కోశాధికారిగా జయప్రసాద్ ను ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకులుగా బండి శ్రీనివాస్, జలగిరి నాయుడు, బత్తుల శశి, శ్రవణ్ వ్యవహరించారు.వరుసగా మూడోసారి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం.ఎన్నిక అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొబైల్ షాప్ నిర్వాహకులు నాని, నరేష్, రమేష్,మీరా, రఫీ, శ్రీకాంత్, బద్రి, విజయ్, బాబు, సందీప్, కుమార్, ముకుందం, పవన్, కన్నా, ఫయాజ్ , ప్రవీణ్, సతీష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం



**పెన్ పహాడ్ మండలం మార్చి 1(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామపంచాయతీలో ఆదివారం ఉప్పల కోటమ్మ భర్త సత్యనారాయణ,ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇంటిని నిర్మాణపు పనులన్నీ పూర్తి చేసుకున్నారు. ఆదివారం గృహప్రవేశం ప్రారంభించడానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన టిపిసిసి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ , తూముల భుజంగరావు, చెట్ల ముకుందాపురం స్థానిక సర్పంచ్ పొనుగోటి నరేందర్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రేవంత్ సర్కార్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఆగస్టు 2025 నుండి ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా 3.68 లక్షలు ఇళ్లను ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద కేటాయించిందన్నారు. .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతారెడ్డి, తంగేళ్లగూడెం సర్పంచ్, పందుల వెంకటేశ్వర్లు, చిన్న సీతారాం తండ సర్పంచ్, బానోత్ చందూలాల్, మాజీ సర్పంచ్ వరకాల లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ గడ్డం రాజశేఖర్, ఉప్పల కృష్ణమూర్తి, యువ జన సంఘం నాయకులు , చన్న గాని సతీష్ , అనంతుల వాసా వెంకటయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం



నాంపల్లి,మార్చి,01(ప్రజా జ్యోతి):మండలంలోని టి పి గౌరారం శివారులో గుట్టపై వెలసిన శ్రీ ఏకశిల చలిదోన లక్ష్మి నరసింహస్వామి రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా, కన్నుల విందుగా జరిగింది. ముందుగా పురోహితుల వేద మంత్రోచ్ఛారణలతో యజ్ఞ హోమాలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.బంతిపూలతో ముస్తాబు చేసిన రథాన్ని చిన్నారులు, పెద్దలు, యువత భక్తిశ్రద్ధలతో లాగారు. అనంతరం అలంకరించిన రథం పై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించి, స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. పరిసర ప్రాంతాల నుంచి స్వాముల వారి బ్రహ్మోత్సవాలు(జాతర)కు తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. మహిళలు కోలాటం, ఆటపాటలతో అలరించారు. నాంపల్లి ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల పటిష్ట బందోబస్తు నడుమ బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. ఆలయ సమీపంలో బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు మాస నీలిమ చంద్రశేఖర్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ వట్టికోటి రవి, కమిటీ సభ్యులు, దేవదాయ ధర్మదాయ శాఖ నిర్వహణాధికారి నెల్లపల్లి జయరామయ్య, టి పి గౌరారం సర్పంచులు కడారి శ్రీశైలం యాదవ్, ఉమ్మడి ప్రసన్న కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# హార్వెస్టర్ ను డి కొట్టి వ్యక్తి మృతి

**ఏరియా ఆస్పత్రిలో నే కేసు నమోదు చేసినా ఎస్ ఐ**

నాగారం మార్చి1 ప్రజా జ్యోతి.

ఆగి ఉన్న హార్వెస్టర్ను ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం మండల పరిధిలోని ప్రగతి నగర్ స్టేజ్ వద్ద చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన కొల్లు యాదయ్య (45) తన ద్విచక్ర వాహనంపై తిరుమలగిరి నుండి సూర్యాపేట వైపు వెళు ండగా ప్రగతి నగర్ వద్ద రోడ్ ప్రక్కన ఉన్న హార్వెస్టర్ ని డీ కోనీ తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించినట్లు తెలిపారు. నాగారం ఎస్ ఐ చిరంజీవి ఏరియా ఆసుపత్రిలోనే మృతుడి కుమారుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని మృతుడి కుమారుడికి అందజేశారు. ఘటనపై ధైర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ భగవాన్ కానిస్టేబుల్ నరసింహ కిరణ్ దుర్గాప్రసాద్ యువరాజ్ తదితరులు ఉన్నారు.



# ఎలక్షన్లో ఇచ్చిన హామీ ప్రకారం ట్రాన్స్ఫర్ ను మార్చిన కౌన్సిలర్ నాకోటి నగేష్

**భువనగిరి,మార్చ్ 1,ప్రజా జ్యోతి**

భువనగిరి,మున్సిపాలిటీ లోని 33వ వార్డు లో,గత 20 సంవత్సరాలుగా ఓంకార్ టాకీస్ ఎదుట ప్రమాదకర,స్థితిలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ను,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు,విజయవంతంగా వేరే చోటుకు,మార్చిన బి ఆర్ ఎస్ పార్టీ 33,వవార్డు కౌన్సిలర్,నాకోటి నగేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వార్డు,ప్రజల,భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్ఫరం మార్చడం జరిగిందని అన్నారు.అదే విధంగా వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న కౌన్సిలర్ గా తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారం చేస్తానని





అన్నారు.అలాగే సమస్య ను పరిష్కారం చేసిన విద్యుత్ శాఖ అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లొ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణ 22వ వార్డులోని నల్లగొండ చౌరస్తా వద్ద పెద్ద గుంతలను పూడ్చి వేయించిన కౌన్సిలర్ జాలిగం విగ్నేష్,



**భువనగిరి,మార్చ్ 1**

(ప్రజాజ్యోతి)భువనగిరి,పట్టణం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో నల్లగొండ చౌరస్తా న్యూ రాంనగర్,ఏరియాలో ప్రమాదకరంగా మారిన రహదారి గుంతలను భువనగిరి శాసనసభ్యులు కుంభం,అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో,22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ గారు రోడ్లు భవనాల శాఖ అధికా రులతో మాట్లాడి పూడ్చి వేయించడం జరిగింది.ఈ సందర్భంగా,కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ గారు మాట్లాడుతూ సంవత్సరం పైగా కాలం నుండి ప్రమాదకరంగా మారి ప్రజలకు ఇబ్బందిగా,మారిన జాతీయ రహదారి గుంత వల్ల ఎంతో మంది ప్రమాదాలకు గుర య్యారని,వార్డు ప్రజల ద్వారా ఈ విషయం తెలిసిన వెంటనేఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా,వారు ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించడంతో వారితో సమన్వయం చేసుకొనియుద్ధ ప్రాతిపదికల గుంతను పూడ్చివేయించడం జరిగిందని తెలిపారు.వార్డు ప్రజలందరూ మీ సమస్యలను ఎప్పటి కప్పుడు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు,8వ వార్డు కౌన్సిలర్ తాహెరా మజర్ పాషా,బట్టు మహేందర్ వరుణ్,సాదిక్,సాయి రత్నాకర్ శివతేజ రోడ్లు భవనాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన అశోక్

**ఆలేరు మార్చి 1 ప్రజాజ్యోతి**

మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని ఆలేరు పట్టణానికి చెందిన టిఆర్ఎస్ యువ నాయకులు బలంతుల అశోక్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .ఈ సందర్భంగా హరీష్ రావు అశోక్ ని ఆత్మీయంగా పలకరించి అభినందించారు. టిఆర్ఎస్ నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టిఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ వారికి పార్టీ అండగా ఉంటూ వారికి సముచిత స్థానం కల్పిస్తుందని, కష్టపడి పని చేయాలని సూచించారు రాష్ట్రంలో మళ్లీ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు ఆత్మస్థైర్యంతో కార్యకర్తలు ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.



# గ్రామ సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



**ఆలేరు మార్చి 1 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ మరియు పదిమంది గౌరవ వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం కొనసాగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామంలో విశేష ఆదరణ దక్కింది .ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న 68 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాల, మరియు ఉన్నత పాఠశాల టంగుటూరులో నమోదు కావడానికి సిద్ధం అయ్యారు.గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పాఠశాల లో అమలవుతున్న వివిధ రకాల విద్యకార్యక్రమాలు, ప్రగతి, పాఠశాలలను కాపాడుకోవాల్సినటువంటి బాధ్యతను, చొరవతో గ్రామస్తులకు వివరించి, ప్రేరేపించి విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించినటువంటి గ్రామ సర్పంచ్ ని మరియు వార్డు మెంబర్లను గ్రామస్తులు అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హితవరులు కట్ట రాజిరెడ్డి ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి రవికుమార్ శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి వెంకటేష్ గారు లింగయ్య గ్రామ యువకులు పాఠశాల హితవరులు పెద్దలు వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలు ఏర్పాటు. ఎస్సై చిరంజీవి

**నాగారం మార్చి 1ప్రజా జ్యోతి.**

నేరాల నియంత్రణకై నిఘా నేత్రాలు ఏర్పాటు చేసినట్లు నాగారం ఎస్సై చిరంజీవి అన్నారు. ఆదివారం నాగారం మండల పరిధిలోని పసునూరు స్టేజి వద్ద సీసీ కెమెరాలు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో



సమానమని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు యువకులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. నిఘానేత్రాల ఏర్పాట్లతో గ్రామంలో అరాచక శక్తుల ఆట కట్టించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య కామటం శ్రీను నరాల గోపి వెంకన్న కానిస్టేబుల్ కిరణ్ యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ప్రభుత్వ భూమి ఇంటి స్థలాలు ఇవ్వాలి .. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్

**ఆలేరు మార్చి 1 ప్రజాజ్యోతి**

అర్హులైన పేదలకు ప్రభుత్వ భూమి ఇంటి స్థలాలు ఇవ్వాలని అర్హులైన పేదలు గుడిసెలు వేసుకొని భూమి మీద ఉండడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వేనెంబర్ 8లో ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసి పోరాటం చేసే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ సంవత్సరం నుండి భూ అక్రమ పోరాటాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఎప్పటికీ ఈ ప్రభుత్వం ఎలాంటి పేదల పక్షాన ఆలోచన చేయకపోవడం బాధాకరమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి రవి, ప్రజారాజ్యమండలి ఉపాధ్యక్షులు ప్రవీణ్ ,నాయకులు ఉపేందర్ ,సంపత్ ,పార్వతి, అర్జున్ ,సుశీల ,సరిత ,యాదమ్మ, క్రాంతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# చర్చలంటూనే నమ్మకద్రోహంతో ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులను ఖండించండి

**ఆలేరు మార్చి 1 ప్రజాజ్యోతి**

ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ దాడులను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. ఆదివారం ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులను ఖండిస్తూ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు లో నల్లజండాలతో నిరసన తెలుపుతూ అమెరికా,ఇజ్రాయిల్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, ఒక ప్రక్క చర్చలంటూనే నమ్మక ద్రోహానికి పాల్పడుతూ ఇరాన్,మధ్యప్రాచ్యంలో అగ్నిగుండంగా మార్చుతూ ప్రజలపై,స్కూల్ పిల్లలను టార్గెట్ చేస్తూ హంతక దాడులకు పాల్పడటం అమానవీయ చర్య అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.
ఇప్పటికే మూడో ప్రపంచ దేశాల అంతర్గత విషయాలలో జోక్యం చేసుకుంటూ ప్రపంచ దేశాల ప్రజలకు తీరని అన్యాయానికి పాల్పడుతుందని, వెనుజూ వెల లో ఆ దేశాధ్యక్షున్ని,అతని భార్యను కిడ్నాఫ్ చేయడం,పాలస్తీనా పై ఇజ్రాయిల్ ద్వారా ఎడతెరిపి లేకుండా దాడులు చేస్తూ ప్రజలను ఊచకోతకోస్తూ రక్తం మరిగిన పులిలా గాండ్రించడం ను ప్రపంచ దేశాలు, ప్రజలు తీవ్ర ప్రమాదంగా



చూడాలని,అమెరికా సామ్రాజ్యవాదం ఆయా దేశాలపై సాగిస్తున్న హంతక దాడులకు వ్యతిరేకంగా పోరాడిలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత, మందనపల్లి గ్రామ ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, పీ ఓ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్,మాలోత్ మోతీలాల్,తమ్మడి మాధవి,గడ్డం పద్మ,ఇక్కిరి మాధవి,కొమ్మిడి లత, తమ్మడి రమేష్, కుర్రి మార్కండేయ,గడ్డం సత్తి తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఎలక్ట్రిషన్ షాపు ప్రారంభం

**నాలుగో వార్డ్ కౌన్సిలర్ బీజాని కళ్యాణి మధు**



**ఆలేరు మార్చి 1 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఎలక్ట్రికల్ షాపు నాలుగో వార్డు కౌన్సిలర్ బీజానీ కళ్యాణి మధు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవీన్, టింకు ,చింటూ ,బన్నీ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం శక్తితో ఎదగాలి...



**హాలియా,మార్చి1(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణం అంగడి బజార్ లో నూకల గోపిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెడ్డి లైవ్ ఫిష్ మార్కెట్ షాప్ ను ఆదివారం ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా యువత స్వయం శక్తితో సొంత వ్యాపారాలు పెట్టుకుని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. హాలియా ప్రాంత ప్రజలకు ఆరోగ్యకరమైన చేపలను అందజేయాలనే ఆకాంక్షతో ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వడిత్య రాజు,ఏర నాగుల సైదులు,రమావత్ కృష్ణ, రాజేష్,కడారి సైదులు,అశోక్, వెంకట్,కిలారి దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు,అబ్దుల్లా,వట్టే నరేష్ యాదవ్,మన్నెం కోటి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైయిరీ అభివృద్ధికి కృషి చేయనున్న నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**ఆలేరు మార్చి 1 ప్రజాజ్యోతి**



మదర్ డైయిరీ అభివృద్ధికి నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు కృషి చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య తెలిపారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాట్లాడుతూ గుజరాత్ లో నేషనల్ డైయిరీ బోర్డు ఛైర్మన్ డాక్టర్ మినేశ్ తో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక , మత్స్య శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిగారి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,విజయ డైరీ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి గారు,మదర్ డైయిరీ చైర్మన్ మధుసూదన్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. మదర్ డైయిరీ సంస్థ బలోపేతం ద్వారా పాల ఉత్పత్తిదారులకు మెరుగైన ధరలు, వినియోగదారులకు నాణ్యమైన పాలు మరియు పాల ఉత్పత్తులు అందుబాటులోకి రావడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. డైయిరీ రంగం అభివృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుందని, రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు సహకారంతో మదర్ డైయిరీ విస్తరణ, సాంకేతిక ఆధునీకరణ, బలోపేతం వంటి చర్యలు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రైతులకు శిక్షణ, పశుసంవర్ధక సేవలు, మార్కెటింగ్ సదుపాయాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. మదర్ డైయిరీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతం కావాలి

## ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

**కోదాడ టౌన్,మార్చి 01 (ప్రజా జ్యోతి):**

ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఆకాంక్షించారు. ఆదివారం పట్టణంలోని సాలార్‌జంగ్‌పేటలో విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు షేక్ బాలేమియా నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్



విందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని, సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య కూడా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు షేక్ మదర్, ఖాజా భాయ్, బొల్లు రాంబాబు, ధనమూర్తి, క్షేత్రయ్య, శోభన్,ప్రసాద్, భాస్కర్, సాలయ్య, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి**

**ఆలేరు మార్చి 1 ప్రజాజ్యోతి**

రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాబర చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్






పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల అగ్రహానికి గురై గాంధీ భవన్ పై దాడి చేసిన ఘటనలలో ప్రమాదవ శక్తి 9 0శాతం కాలీ తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి యుద్ధ వీరులైన పొన్నాల సురేంద్ర దామోదర్ మహేష్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీసులు లాటరీ చార్జీలో గాయపడి మృతి చెందిన భారతి చిత్రపడాలకు పూలమాలను వేసి మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింగ్ రావు, పట్టణ అధ్యక్షులు రవి, బిక్షపతి, బాలరాజు, దుర్గ ప్రసాద్, బాలయ్య, ఎల్లయ్య దిలీప్ కుమార్ రమేష్ ఉదయ్ కేశవులు దశరథ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లింగోజిగూడెం ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**విద్యార్థుల భద్రతే లక్ష్యం : తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్,కళ్లెం దయాకర్ రెడ్డి**




చౌటుప్పల్, మార్చి 1( ప్రజా జ్యోతి ): విద్యార్థుల భద్రతే మా ముఖ్యం మని పాఠశాల ఆవరణలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా నిరోధించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి తెలిపారు. లింగోజిగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, కళ్లెం దయాకర్ రెడ్డి లు సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల భద్రత, పాఠశాల ఆస్తుల రక్షణ మరియు క్రమశిక్షణ పెంపొందించడమే తమ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. భవిష్యత్తులో కూడా విద్యా సంస్థల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మాధవ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌పీఎల్ సీజన్-3 ముగింపు

**తొలి బహుమతి -- ఎస్ఆర్ లెజెండ్స్‌కు ద్వితీయ స్థానం**

చౌటుప్పల్, మార్చి 1( ప్రజా జ్యోతి ) : దేవలమ్మ నాగారంలో





నిర్వహించిన ఎన్‌పీఎల్ సీజన్-3 క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో విజేతగా నిలిచి ఖావీదీ జట్టు కు రూ. 50 వేల నగదు బహుమతిని బూడిద దేవేందర్ రెడ్డి అందించారు . ద్వితీయ బహుమతి రూ. 25 వేలను ఎస్ఆర్ లెజెండ్స్ జట్టుకు బృంగి ఆసుపత్రి యాజమాన్యం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు పులిగిల్ల శ్రీనివాస్ చారి, సిలువేరు రమేష్, పులిగిల్ల రామాచారి క్రీడలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువత పాల్గొన్నారు.

# ఆ"పూర్వ" విద్యార్థుల స్నేహ సమ్మేళనం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 01 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ ఎస్.ఎస్.సి 2000--2001 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కర్నాటి కాంప్లెక్స్‌లో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని పాఠశాల రోజులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, కృష్ణ కుమార్, బస్వారెడ్డి, మహేష్, విజయ భాస్కర్ రెడ్డి, వెంకటేష్



చారి పాల్గొని విద్యార్థులతో మధురస్మృతులను పంచుకున్నారు. విద్యార్థుల విజయాలను ప్రశంసిస్తూ జీవితంలో ఉన్నత స్థానాలు చేరాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బండారు ప్రకాష్ రెడ్డి, చెరుకు శ్రీనివాస్, రజిత, యాది రెడ్డి, సాయి మురళి, గీత, కర్నాటి పాండు, రజిని, లావణ్య, తిరుమలేష్, కొండల్ రెడ్డి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపూర్ లో ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమ

**ఇచ్చిన మాట నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....**

రాజపేట మార్చి 1 (ప్రజా జ్యోతి ) రాజపేట మండల రఘునాథపురం గ్రామంలో 5వ వార్డు కు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంగలదాస్ సంధ్య సిద్దులు దంపతులకు ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ?5 లక్షల ఆర్థిక సహాయంతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఆ నివాసానికి నూతన గృహ ప్రవేశ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్,మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య,ఉప సర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, వార్డు సభ్యులు కటకం ప్రశాంత్,బల్ల హరీష్, కటకం గణేష్,ఎంగలదాస్ వెంకటేష్, బింగి గణేష్,బింగి సత్యనారాయణ,ఎంగలదాస్ యాదగిరి,చల్లూరి చిన్న పోషయ్య,గోలి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# ఆర్థిక సాయం అందజేసిన హెల్పింగ్ హాండ్స్ టీం

**చండూరు మార్చి 1 (ప్రజా జ్యోతి)**

గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన గంటెకంపు యాదమ్మ కుటుంబాన్ని ఎస్సీ కాలనీ హెల్పింగ్ హాండ్స్ టీం సభ్యులు



పరామర్శించి వారి కుటుంబానికి 17 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు భూమి పూజ కార్యక్రమం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

## కులమత బేధాలు లేకుండా అందరూ ఒకే చోటు

## నల్లగొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాలు శాసించే జిల్లా నల్లగొండ

## టైగర్ జోన్ మనం నల్లగొండ

**మునుగోడు, మార్చ్,01, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని ని దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, టీ జీ ఈ డబ్ల్యు ఐ డి సి ఎండి గణపతి రెడ్డి తో కలిసి భూమిపూజ చేసారు అనంతరం శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శుభపరిణామం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి వీటిలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు చదువుకోబోతున్నారు మేము చిన్నప్పుడు చదువుకునేటప్పుడు కుల మత వేదాలు లేకుండా అందరూ ఒకే వేదికపై ఉండే వాళ్ళమని ఇప్పుడు కూడా ఇంటిగ్రేటెడ్ స్కూల్ అలాంటి ఈ పాఠశాలలో అన్ని కులాల వారు అన్ని మతాలవారు కలిసిమెలిసి చదువుకోవచ్చు గత ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసింది కొందరికి బర్లిచ్చారు కొందరికి గొర్లిచ్చారు కొందరికి చేప పిల్లలు ఇచ్చారు కానీ నాణ్యమైన విద్యను అందించలేదు విద్య వైద్యాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసింది కానీ ఇప్పుడు

కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్కూలు నిర్మాణం పూర్తి అవుతుంది గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింది అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయి తెలంగాణ రాష్ట్రంలో 76 లక్షల ముప్పై ఐదువేల 115 మంది విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నారు ప్రైవేట్ సెక్టార్ లో 44 లక్షల మంది విద్యార్థులు చదివితే ప్రభుత్వ సెక్టార్లో 24 లక్షల మంది చదువుతున్నారు

**విద్య మొత్తం కార్పోరేట్ చేతిలోకి వెళ్ళిపోయింది**

కనీసం 50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్లో చదివే అవకాశం రావాలి బడ్జెట్లో 10 నుండి 15% బడ్జెట్ కేటాయిస్తే సాధ్యమవుతుంది బడ్జెట్లో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి మునుగోడు నియోజకవర్గంలో 330 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.. వీటిలో చదివే విద్యార్థుల సంఖ్య 9, 700 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు మునుగోడులో విద్యావ్యవస్థలో సమూల మైన మార్పులు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలను పెంచాం విద్య విషయంలో రాబోయే రోజుల్లో చాలా చేయాల్సి ఉంది హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదు నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గం ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉంది మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లా మన నల్గొండ అనిమాట్లాడారుఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శుభాభినందనలు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజ్ గోపాల్ రెడ్డి తనవంతు ప్రయత్నం చేస్తున్నారు భవిష్యత్తులో పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించే ప్రయత్నం జరుగుతుంది ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో అరకోర వసతులు ఉన్నాయి విద్యా వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి విద్యా వైద్యాన్ని కార్పొరేట్ శక్తులు వ్యాపారంగా మార్చాయి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వ టీచర్ల కొరత ఉన్నది అని నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల రావడం ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకునే విధంగా విద్య ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి..

**నూతనకల్.. మార్చ్ 01 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అట్టి లక్ష్యసాధనకు



కృషి చేయాలనీ కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా పయనించాలని అన్నారు.పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక తయారు చేసుకుని వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, ముగుళ్ళ వెంకటనారాయణ,బిక్కీ రామన్న,మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,ముగుళ్ల మధుసూదన్,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,నవ్య, సునీత,హేమలత,యాస్మిన్, ప్రియాంక,స్వప్న,పావని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేవల్లి లో దోమల మందు పిచికారి చేయించిన సర్పంచ్

**నాంపల్లి, మార్చి,01(ప్రజా జ్యోతి)**

:మండలంలోని రేవల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో దోమల బెడద ఎక్కువ ఉన్న కారణంగా ఆదివారం సాయంత్రం దోమల మెషిన్ తో దోమల మందు పిచికారి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బట్టు శ్రీను యాదవ్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను తమతో పాటుగా గ్రామ ప్రజలందరి సహకారం,భాగస్వామ్యంతోనే పారిశుధ్యం వైపు అడుగులు వేస్తున్నామన్నారు. రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలు సహకరించాలని పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని



అన్నారు. దోమల బారి నుండి రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఒంగోలు సాయిలు, ఆశ వర్కర్ నాగమణి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ బి సి తోనే ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**2028 జూన్ నాటికి సొరంగం పూర్తి చేస్తాం**

**రాష్ట్ర రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ మార్చి 1 (ప్రజా జ్యోతి)

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గాన్ని 2028 జూన్ నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం నల్గొండ మండలంలోని రాములబండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవం, చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల ఆవిష్కరణ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ..పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలం సొరంగాన్ని పట్టించుకోలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు ప్రారంభించగా దురదృష్టవషత్తు టన్నెల్ కూలి 8 మంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి చొరవ, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మళ్ళీ పనులు మొదలు పెట్టగా 18 మీటర్లు పూర్తి అయిందని తెలిపారు.శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పూర్తి అయితేనే జిల్లాలో 4 లక్షల ఎకరాలకు సాగునీరు, ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.2028 జూన్ నాటికి తప్పకుండా ఎస్ఎల్బీసీని పూర్తి చేసి నల్గొండ జిల్లాను పూర్తిగా సస్యశ్యామలం చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్తానము చైర్మన్, ధర్మకర్తల మండలి మరియు ముక్కమల నర్సింహ్మా యాదవ్, సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్, బొబ్బలి ప్రకాష్ రెడ్డి,చత్రపతి శివాజీ కమిటీ చైర్మన్ గూడూరి ఉమారెడ్డి, వైస్ చైర్మన్ బొంత వెంకన్న, కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, కోశాధికారి బొబ్బలి నరసింహారెడ్డి, వరికుప్పల రాజు, కృష్ణంరాజు,మహేష్, బొబ్బలి వెంకట్ రెడ్డి,పల్లె కృష్ణారెడ్డి, బొబ్బలి గణేష్ రెడ్డి, ఎన్నమల్ల సురేష్, గౌతమ్,శ్రవణ్, చామకూరి రామయ్య,మాజీ ఎంపిటిసి చిలక రాజు బిక్షం,బొబ్బలి గణేష్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బుద్ధవనం చేరుకున్న దమ్మ పాదయాత్ర

## ఎమ్మెల్యే జైవీర్ తో కలిసి ఘనంగా స్వాగతం పలికిన మల్లేపల్లి లక్ష్మయ్య

నాగార్జునసాగర్ మార్చి 1 ప్రజా జ్యోతి

గౌతమ బుద్ధుని శాంతి సందేశంతో ప్రజలను మేల్కొల్పుతూ సాగిన మూడవ దమ్మయాత్ర ఆదివారం సాయంత్రానికి బుద్ధవనం చేరుకుంది,దమ్మయాత్ర బుద్ధవనం చేరుకున్న సందర్భముగా స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మానస స్వర్ణ,లతో కలిసి బుద్ధవనం



ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య దమ్మయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. బంజారా నృత్యాలతో,కోలాటాలతో,ఒగ్గు కళాకారుల నృత్యాలతో,స్థానికులు,బౌద్ధ అభిమానులు అధిక సంఖ్యలో దమ్మయాత్ర బృందానికి అడుగు అడుగున పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 403 కిలోమీటర్లు పాదయాత్ర తో వచ్చిన థాయిలాండ్,భారతీయ బౌద్ధ భిక్షువులుకు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుద్ధవనములోని అశోక ధర్మ చక్రం వద్ద బౌద్ధ భిక్షువుల పాదాలను కడిగారు. థాయిలాండ్ నుండి బౌద్ధ దమ్మయాత్ర ద్వారా తీసుకురాబడిన బుద్ధ ధాతువులను బుద్ధ వనం ప్రధాన ద్వారం నుండి స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి,జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మానస స్వర్ణ,గగన్ మాలిక్ ఫౌండేషన్ అధ్యక్షులు గగన్ మాలిక్,సిద్దార్థ లతో కలిసి బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బుద్ధ ధాతువులను ఊరేగింపుగా తీసుకువచ్చి మహ స్తూపం లోని ధ్యాన మందిరంలో సందర్శకుల సందర్శనార్థం అందుబాటులో ఉంచారు,మహ స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిలను వెలిగించిన అనంతరం ధ్యానం చేశారు,ఈ సందర్భంగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ సంఘ థాయిలాండ్ అధ్యక్షులు పర సంగ్ సక్ కోవిడో ప్రధాన బౌద్ధ భిక్కు ఆధ్వర్యంలో థాయిలాండ్ భిక్షువులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భిక్షులతో సుమారు



403 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి బుద్ధవనం చేరుకున్నారన్నారు. థాయిలాండ్ రాజకుటుంబం నుండి మహా థాయ్ ఈ దమ్మయాత్రకు సహకారం అందించారని తెలిపారు గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్



దమ్మయాత్రకు ప్రారంభం నుండి ముందుండి నడిపించారన్నారు,అక్షయ ఫౌండేషన్ అధ్యక్షులు సిద్దార్థ హిట్టెంబరి,లతరాజా ఫౌండేషన్ అధ్యక్షులు కేకే రాజా దమ్మ యాత్ర విజయవంతం చేసేందుకు భాగస్వాములు అయ్యారని తెలిపారు బి ఎస్ఐ తెలంగాణ అధ్యక్షులు పరంధాములు ఆధ్వర్యంలో బి ఎస్ ఐ సభ్యులు తెలంగాణలో కొనసాగిన దమ్మయాత్రకు సేవలు అందించారని అన్నారు,29 రోజులు పాటు కొనసాగిన దమ్మయాత్రలో సాతి అనే శునకం బౌద్ధ బిక్షువులతో పాటు నడుస్తూ పాదయాత్రలో పాల్గొని ప్రత్యేకతను చాటుకుందన్నారు,ఈ కార్యక్రమంలో బుద్ధ వనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు,బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర
స్థానిక సీఐ శ్రీను నాయక్,ఎస్సై ముత్తయ్య,
స్థానిక,కౌన్సిలర్లు,బౌద్ధాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీ వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం

**శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**రైతు సుభిక్షం గా రైతే రాజు**

**మునుగోడు, మార్చ్, 01, (ప్రజా జ్యోతి)**

మునుగోడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం రైతులకు సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలను శాసనసభ్యులు



కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చందూరు నాంపల్లి మర్రిగూడ గట్టుప్పల్ మండలాలకు చెందిన 98 మంది రైతులకు ఈ సబ్సిడీ వ్యవసాయ పరికరాలు మంజూరయ్యాయి... మంజూరైన వాటిలో బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, కల్టివేటర్లు, ఎంబి ప్లవ్, కేజీ వీల్స్, పవర్ గ్రేడర్లు, బ్రష్ కట్టర్లు మొదలగు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు ఉన్నాయి...మంజూరైనా పనిముట్లను రైతులకు స్వయంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అందజేశారు కార్యక్రమం లో నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, చండూరు ఆర్డీవో శ్రీదేవి,వ్యవసాయ శాఖ ఏడి వేణుగోపాల్, వివిధ మండలాలకు చెందిన ఏవోలు , వివిధ క్లస్టర్ లకు చెందిన ఏఈవో లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మద్యం సేవించి పట్టుబడ్డ 11 మంది పై కేసులు నమోదు

**మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**- డిఎస్పీ రాజశేఖర్ రాజు**

**మిర్యాలగూడ, మార్చి 01,( ప్రజాజ్యోతి ):**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు హెచ్చరించారు. నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు శనివారం మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మాడుగులపల్లి టోల్ ప్లాజా వద్ద డిఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి 24 గంటలుగా ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ రూరల్ సీఐతో పాటు నలుగురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమన్వయంతో భారీ వాహనాలు అయిన లారీలు, కంటైనర్లు, ట్రక్కులను లక్ష్యంగా చేసుకుని డ్రైవర్లకు బ్రీత్ ఎన్ లైజర్ పరీక్షలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మొత్తం 3,150 మంది డ్రైవర్లను తనిఖీ చేయగా, వారిలో 11 మంది మద్యం సేవించి వాహనాలునడుపుతున్నట్లు గుర్తించారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, వారి వాహనాలను సీజ్ చేశారు.నిందితులను కోర్టులో హాజరుపరచ నున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం కోసం జిల్లాలో నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగు తాయని తెలిపారు. భారీ వాహనాల డ్రైవర్లు దీర్ఘకాల ప్రయాణాలు చేసే సమయంలో మద్యం సేవించడం ప్రమాదాలకు దారితీస్తుందని, ఇది చట్టరీత్యానేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ఇన్ స్టా ప్రేమ... మైనర్ ఉసురు తీసింది...!

**పెళ్లి చేసుకుంటానని నమ్మించి మైనర్ బాలికను హతమార్చిన ప్రియుడు**

**మిర్యాలగూడ, మార్చి 01,( ప్రజాజ్యోతి ):**



ఇన్స్టాగ్రామ్ లో పరిచయమై... ప్రేమ పేరుతో మైనర్ ను వంచించిన ప్రియుడు.. పెళ్లి చేసుకుంటానని ఆమె తల్లిదండ్రులను నమ్మించాడు... సహజీవనం పేరుతో బాలికకు దగ్గరై.. మోజుతీరగానే.. మైనర్ ను హతమార్చి పారిపోయిన దారుణ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు శివారు ఇటుక బట్టీల వద్ద చోటు చేసుకుంది.రూరల్ సి ఐ పి ఎన్ డి ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు ఒడిస్సా రాష్ట్రం బొలంగిర్ జిల్లా, బొంగుముండా మండలం, దేవుడా గ్రామానికి చెందిన నిందితుడు తబీరామ్ , ఇన్స్టాగ్రామ్ లో పరిచయమైన (16) సంవత్సరాల మైనర్ కు ప్రేమ పేరిట దగ్గరయ్యాడు. పెళ్లి పేరుతో బాలికను లేపుకుపోయాడు. దీంతో ఊరిలో ఉండలేక బాలిక తల్లిదండ్రులు సొంత ఊరు వదిలి గూడూరు సమీపంలో



కూతురు తో కలిసి ఇటుక బట్టీల వద్ద పనిచేస్తు జీవనం గడుపు తున్నారు.తబీరామ్ కూడా బాలికను పెళ్లి చేసుకుంటానని మూడు నెలలుగా వారితోపాటే వుంటూ మైనర్ తో సహజీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి మైనర్ తో గొడవ పడి ఆపై గొంతు నులిమి ఊపిరాడకుండా హత్య చేసిన తబీరామ్ పారిపోయాడు. సమాచారం అందుకున్న రూరల్ సిఐ పి.నాగ దుర్గాప్రసాద్,ఎస్ ఐ లక్ష్మయ్యలు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతురాలి తల్లిదండ్రులు దీనబందు చుర, ప్రేమచిల ల ఫిర్యాదు తో ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు సిఐ పి ఎన్ డి ప్రసాద్ తెలిపారు. పరారీలో ఉన్న తబిరామ్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# గాదే శ్రీనివాసరెడ్డి త్యాగం అనుసరణీయం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి

**మిర్యాలగూడ,మార్చి 01,( ప్రజాజ్యోతి ):**



ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటమే మార్గమని ఆదర్శంగా నిలిచిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు , మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం శ్రీనివాస్ రెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద జరిగిన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎర్రజెండాలతో ర్యాలీని శ్రీనివాస్ రెడ్డి స్తూపం వరకు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు భూమి పంచాలనే న్యాయమైన డిమాండ్‌తో జరిగిన భూ పోరాటాల్లో భూస్వామ్య కాంగ్రెస్ గుండాల చేతిలో ప్రాణత్యాగం చేసిన గాదే శ్రీనివాసరెడ్డి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆయన చూపిన పోరాట మార్గంలో ముందుకు సాగాలన్నారు.భూమి హక్కులు, కార్మిక, రైతుల హక్కుల సంక్షేమం కోసం సాగిన ఉద్యమాలు ప్రజా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయని అటువంటి పోరాట స్ఫూర్తి మార్గాన్ని మనకు చూపించిన గాదే శీనన్న నేటి యువతరానికి ఆదర్శమని తెలిపారు . మిర్యాలగూడలో సిపిఎం నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించి సంఘటిత శక్తిగా నిలవాలన్నారు.ఇదే సమయంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న పాలకవర్గాలపై రాజీలేని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం నిర్వహించాలన్నారు.ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేదవారు నివసిస్తున్న ఇండ్లపై, భూములపై అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేస్తున్న దాడుల వంటి సమస్యలపై ప్రజలను చైతన్యపరచి, విస్తృత ఐక్యతతో ఉద్యమాలను చేపట్టాలని వారు పిలుపునిచ్చారు.గాదే శ్రీనివాసరెడ్డి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వర్గ పోరాటాలను, సామాజిక న్యాయం సాధన కోసం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, గాదె శీనన్న సహ చారిని సిపిఎం సీనియర్ నాయకురాలు గాదె పద్మమ్మ వారి కుమారుడు గాదె ప్రభాకర్ రెడ్డి, సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరశురాములు, రొండి శ్రీను, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు పిల్లుట్ల సైదులు, పాదూరి గోవర్ధన, కన్నకంటి రామకృష్ణ, కందుకూరి రమేష్ బాబు, కోడిరెక్క మల్లయ్య, వీరాచారి, పాల్వాయి రామ్రెడ్డి, కరీం, దేశిరామ్, సైదా నాయక్, జగన్, క్రాంతి, వస్కుల సూర్యం, కరీమున్నిసా పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అష్రాఫ్ అహ్మద్ ఎంపిక

మిర్యాలగూడ,మార్చి 01,( ప్రజాజ్యోతి ):



చండీగర్ లో ఈనెల 5 నుంచి జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం) చెందిన పిఈటి అష్రాఫ్ అహ్మద్ ఎంపికయ్యారని కోచ్ మేనేజర్ శనివారం పేర్కొన్నారు. అష్రాఫ్ అహ్మద్ ఎంపిక పట్ల జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయ బృందం, ఉమ్మడి నల్గొండ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యవర్గం, మిత్రులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# దాడుల ఆలోచన చేయకపోతే ఇరాన్ కే మంచిది: ట్రంప్

వాషింగ్టన్:

ఇరాన్ లోని ఇతర నాయకులు చేయగలిగేది ఏమీ లేదని, అయతుల్లా అలీ ఖమేనీ బాధితులకు న్యాయం చేశామని, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఖమేనీ మృతి ఇరాన్ ప్రజలకే కాదు.. అమెరికన్లకు గొప్ప విజయం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దేశాన్ని స్వాదీనం చేసుకునేందుకు ఇరాన్ ప్రజలకు ఇదే గొప్ప అవకాశం అని.. తమ నిఘా నుండి ఆధునిక ట్రాకింగ్ వ్యవస్థ నుంచి ఖమేనీ తప్పించుకోలేక పోయారని విమర్శించారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, సైన్యం, పోలీసులు తమతో పోరాడాలనుకోవట్లలేదని, ఇరాన్ సైన్యం తమ నుంచి మద్దతు కోరుకుంటున్నారని ట్రంప్ తెలియజేశారు. ఇరాన్ ప్రజాస్వామ్య వాదులతో సైన్యం, రివల్యూషనరీ గార్డ్స్ కలవాలని, అందరూ కలిసి ఇరాన్ ను గొప్పగా పునర్నిర్మించాలని సూచించారు. శాంతి నెలకొనేవరకు దాడులు కొనసాగుతాయని పేర్కొన్నారు. భారీ స్థాయిలో దాడులు చేస్తామని ఇరాన్ ప్రకటించిందని, దాడుల ఆలోచన చేయకపోతే ఇరాన్ కే మంచిదని సూచించారు. ఇరాన్ దాడులకు దిగితే మరింత తీవ్రతతో దాడులు చేస్తామని, ఇంతకు ముందెన్నడూ చూడని క్షిపణులతో దాడి చేస్తామని ట్రంప్ హెచ్చరించారు.

# ఖమేనీ హత్య... హైదరాబాదులో నల్ల దుస్తులు ధరించి రోడ్డెక్కిన షియా ముస్లింలు

అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంపై హైదరాబాద్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆదివారం పాతబస్తీలోని షియా ముస్లింలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. ఖమేనీ మరణవార్త ధృవీకరణ కావడంతో పాతబస్తీలోని షియా ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పురానీ హవేలీ, నూర్ ఖాన్ బజార్, దారుల్షా తదితర ప్రాంతాల్లో నల్ల దుస్తులు ధరించి, చేతిలో ఖమేనీ ఫొటోలు పట్టుకుని ర్యాలీలు నిర్వహించారు.

# ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతొల్లా అరాఫీ

**అమెరికా ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఖమేనీ మృతి**

**ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అలిరెజా అరాఫీ నియామకం**

**పరిపాలన కోసం ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు**

**గార్డియన్ కౌన్సిల్ సభ్యుడిగా అరాఫీకి ఉన్నత అనుభవం**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణంతో ఆ దేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన వారసుడిగా అయతొల్లా అలిరెజా అరాఫీని ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా ఆదివారం నియమించింది. టెహ్రాన్‌లోని నివాసంపై అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఖమేనీ మరణిం చినట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇస్లామిక్ విప్లవ నేత ఖొమేనీ మరణం తర్వాత, 1989 నుంచి ఖమేనీ ఇరాన్ అత్యున్నత నాయకుడిగా కొనసాగుతూ వచ్చారు.ఖమేనీ మరణం తర్వాత దేశ పాలనా వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, జ్యుడీషియరీ చీఫ్ గులాంహొస్సేన్ మొహసెని ఎజెయి, గార్డియన్ కౌన్సిల్ జ్యూరిస్ట్ ఉంటారని 'ఐఆర్ఎన్ఏ' (ఐఆర్ఎన్ఏ) వార్తా సంస్థ తెలిపింది. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం, 88 మంది సభ్యులున్న అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ తదుపరి పూర్తిస్థాయి సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే వరకు ఈ కౌన్సిల్ బాధ్యతలు నిర్వహిస్తుంది.రష్యన్ మీడియా సంస్థ 'ఆర్టీ' (ఆర్టీ) కథనం ప్రకారం.. 1959లో ఇరాన్‌లోని మేబోద్‌లో జన్మించిన అయతొల్లా అరాఫీ, షియా మతగురువుగా, ఇస్లామిక్ న్యాయనిపుణుడిగా పేరు పొందారు. 2016 నుంచి ఇరాన్ ఇస్లామిక్ సెమినరీస్ మేనేజ్‌మెంట్ సెంటర్ హెడ్‌గా, ప్రఖ్యాత కోమ్ సెమినరీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. దేశ చట్టాలను, ఎన్నికలను పర్యవేక్షించే శక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్‌లో కూడా ఆయన సభ్యుడిగా ఉన్నారు. గతంలో 2008 నుంచి 2018 వరకు అల్-ముస్తఫా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా కూడా అరాఫీ పనిచేశారు.

# ఈ హత్య కిరాతకమైన చర్య...

**ఖమేనీ మరణంపై ఘాటుగా స్పందించిన పుతిన్**

**అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి**

**ఈ ఘటనను సినికల్ మర్డర్ గా అభివర్ణించిన పుతిన్**

**ఖమేనీ కుటుంబ సభ్యులు మరియు సైనిక అధికారులు కూడా మృతి**

**అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన అంటూ రష్యా అధ్యక్షుడు లేఖ**

**ఇది తమ చట్టబద్ధమైన హక్కు అంటూ ఇరాన్ ప్రతీకార హెచ్చరికలు**

అక్షరకలం ప్రతినిధి

ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని 'సినికల్ మర్డర్' (కిరాతక హత్య)గా అభివర్ణించిన పుతిన్.. ఇది అంతర్జాతీయ చట్టాలను, మానవత్వాన్ని పూర్తిగా ఉల్లంఘిం చడమేనని పేర్కొన్నారు.ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు పుతిన్ ఓ లేఖ రాశారు. ఖమేనీని రష్యాలో అత్యుత్తమ రాజనీతిజ్ఞుడిగా గుర్తుంచుకుంటామని, ఇరు దేశాల సంబంధాల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని ఆ లేఖలో కొనియాడారు. శనివారం జరిగిన ఈ దాడుల్లో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, పలువురు సీనియర్ సైనిక అధికారులు మరణించినట్లు ఇరాన్ మీడియా ధృవీకరించింది.ఈ ఘటనతో ఇరాన్ 40 రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. తమ నాయకుడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవడం తమ చట్టబద్ధమైన హక్కు, బాధ్యత అని ఇరాన్ స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ అధినేతలు స్పందిస్తూ.. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరగాలని సూచించారు. ఖమేనీ మరణం ప్రపంచ రాజకీయాల్లో, ముఖ్యంగా రష్యా-ఇరాన్ సంబంధాల్లో కీలక మార్పులకు కారణం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం...

**అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు**

**అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం**

**ప్రతీకారంగా గంటల వ్యవధిలోనే విరుచుకుపడ్డ ఇరాన్ సైన్యం**

**కువైట్, దుబాయ్‌లోని అమెరికా బేస్‌లే లక్ష్యంగా క్షిపణి దాడులు**

**దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సహా పలు కీలక ప్రాంతాల్లో పేలుళ్లు**

**యుద్ధం విస్తరించే ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన**

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. ఇరాన్ అణు చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా నిర్వహించిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. టెహ్రాన్‌తో పాటు పలు నగరాలపై జరిగిన ఈ భీకర వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్ గంటల వ్యవధిలోనే తన ప్రతాపాన్ని చూపించింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4' పేరుతో ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలపై విరుచుకుపడింది. శత్రువులకు నరకం అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని తీవ్ర హెచ్చరికలు చేసింది.

**అమెరికా బేస్‌లే లక్ష్యంగా..**

ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ ఐదో దశ దాడులను ముమ్మరం చేసింది. కువైట్‌లోని అబ్దుల్లా ముబారక్ ప్రాంతంలో ఉన్న అమెరికన్ నావల్ బేస్‌పై 4 బాలిస్టిక్ క్షిపణులు, 12 డ్రోన్లతో ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో బేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా ధ్వంసమైందని, పలువురు అమెరికన్ సైనికులు మరణించారని సమాచారం. అటు హిందూ మహాసముద్రంలోనూ ఇరాన్ అలజడి సృష్టించింది. అమెరికా నౌకలకు ఇంధనం సరఫరా చేస్తున్న కంబాట్ సపోర్ట్ షిప్‌పై 'ఖద్ర 380' క్షిపణులతో దాడి చేసింది.
మరోవైపు, దుబాయ్‌లోని జెబెల్ అలీ యాంకరేజ్‌లో అమెరికాకు ఆయుధాలు చేరవేస్తున్న నౌకపై కూడా డ్రోన్ దాడులు జరిగాయి. ఈ దాడుల తీవ్రతకు దుబాయ్ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. అంతకుముందు పామ్ ఐలాండ్, బుర్జ్ అల్ అరబ్ ప్రాంతాల్లోనూ దాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. పర్షియన్ గల్ఫ్ దేశాలతో పాటు ఇరాక్ కుర్దిస్తాన్‌లోని అమెరికా బేస్‌లపై కూడా ఇరాన్ ఎయిర్ ఫోర్స్ బాంబుల వర్షం కురిపించింది.

**శత్రువులకు నరకమే..**

తమ నాయకుడి మరణానికి ప్రతీకారంగా 'చరిత్రలోనే అత్యంత భయంకరమైన అఫెన్సివ్ ఆపరేషన్' చేపడతామని ఐఆర్ జీసీ హెచ్చరించింది. "శత్రువులకు నరక ద్వారాలు తెరిచి ఉంచుతాం.. ఇమామ్ హంతకులకు కచ్చితంగా శిక్ష పడుతుంది" అని టెలిగ్రామ్ వేదికగా ఇరాన్ సైన్యం ప్రకటించింది. అమెరికా మిత్రదేశాలైన యూఏఈ, కతార్‌లలోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ఆయా దేశాలు ఆందోళన చెందుతున్నాయి. శత్రువులకు సహకరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ పరోక్షంగా హెచ్చరించింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటోనియో గుటెరెస్ స్పందించారు. తక్షణమే హింసను ఆపాలని, లేదంటే ప్రపంచ భద్రతకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. అటు రష్యా, యూరోపియన్ యూనియన్ కూడా ఇరు పక్షాలు సంయమనం పాటించాలని కోరాయి.